PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA
DK MEDIA
OUR SERVICES
* NEWS PAPER * DK ADS & PROMOTIONS
* NEWS CHANNEL * DK PRINTERS
* DK GRAPHICS * DK PUBLICATIONS
WE'RE HIRING REPORTERS
for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 01 సంచిక : 327 శుక్రవారం, జూన్ 19 2026, పేజీలు - 5 వెల : 5 రూ/-

### ప్రభుత్వ భూములు కబ్జా చేయాలని చూస్తే

# కఠిన చర్యలు..

## సీఎం వార్నింగ్

**రంగారెడ్డి, జూన్ 18 :** ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్య లు తీసుకుంటామని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిహెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకు వచ్చా మని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడు తున్నారని ధ్వజమెత్తారు. హై్ డా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం



పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఫైర్ అయ్యారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు(గురువారం) ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. హరిత నిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు.

### మైనార్టీ సంక్షేమానికి

# భారీ కేటాయింపులు

## : డిప్యూటీ సీఎం మల్లు



**హైదరాబాద్, జూన్ 18:** మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బడ్జెట్‌లో మైనార్టీ సంక్షేమానికి భారీ కేటాయింపులు చేసినట్లు తెలిపారు. గురు వారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మైనార్టీ సంక్షేమ పనుల పురోగతిపై ఉన్నత స్థాయి సమీక్షను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ఉర్దూ అకాడమీ గోల్డెన్ జూబ్లీ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ముషాయిరాలు నిర్వహిస్తామని అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో భారీ ముషాయిరాకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే 20 మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రారంభానికి సిద్ధం చేస్తున్నామన్నారు. నిర్మాణంలో మరో 17 పాఠశాలలను ఉన్నాయని చెప్పారు. వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.



### జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్.. ఆర్టీసీ ఉద్యోగులకు పొన్నం ప్రభాకర్

# శుభవార్త

**హైదరాబాద్, జూన్ 18:** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు(గురువారం) టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# కేబినెట్‌లో కీలక నిర్ణయాలు..

## వెల్లడించిన మంత్రి ఉత్తమ్


**హైదరాబాద్, జూన్18:** వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారు దల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహి రంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు మంత్రి ఉత్తమ్. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం



తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయిం చామన్నారు. రామగుండంలో తయారయ్యే స్పష్టం చేశారు.

### వీకెండ్‌లో సిరిసిల్లకు వచ్చి వెళ్లిపోతారు..

# కేటీఆర్‌పై కవిత సెటైర్లు



**సిరిసిల్ల, జూన్ 18 :** మాజీమంత్రి కేటీఆర్‌పై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ సిరిసిల్లాకు వీకెండ్‌లో వచ్చి వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. ఈరోజు (గురువారం) సిరిసిల్లలో కవిత పర్యటించి. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ రైతన్నల నడ్డి విరిస్తే కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. సిరిసిల్లలో సెస్ ఆగమాగం అయితే కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు..రైతు డిస్కంలపై ఇప్పటి వరకు కేటీఆర్ ఎందుకు నోరెత్తలేదని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. రైతు డిస్కం కావాలో, వద్దో ఆయన ఎందుకు చెప్పలేదని నిలదీశారు. నేరెళ్లలో అక్రమ ఇసుక సంపాదన కోసం దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ధ్వజమెత్తారు. నేరెళ్ల బాధితులకు ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదని చెప్పుకొచ్చారు. నేరెళ్ల ఇసుక బాధితుల తరపున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కార్పొరేటర్‌గా వచ్చి.. నేరెళ్ల బాధితుల ఓట్లతో బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యారని కవిత పేర్కొన్నారు.

### అవినీతిపై పోరాటం, కులగణన సహా కీలక అంశాలు..

# రోడ్‌మ్యాప్ ప్రకటించిన సీఎం విజయ్



**తమిళనాడు :** జూన్ 18 ప్రారంభమైన 17వ అసెంబ్లీ మొదటి సమావేశాలు తమిళనాడు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. అయితే, ఈ సమావేశాల్లో రాష్ట్ర సార్వభౌమాధికారం, భాషా గుర్తింపును కాపాడుకుంటూనే జాతీయ సమగ్రతను గౌరవించేలా సరికొత్త సంప్రదాయానికి టీవీకే ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అలాగే, గవర్నర్ ప్రసంగంలో తమ ప్రభుత్వ విధి, విధానాలు ఎలా ఉండబోతున్నాయని, కేంద్ర-రాష్ట్ర సంబంధాల గురించి స్పష్టంగా పేర్కొన్నారు. అవినీతిపై పోర్టటం కొనసాగుతుందని విజయ్ ఈ ప్రసంగం ద్వారా ఉద్ఘాటించారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా జోసెఫ్ విజయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి శాసనసభ సమావేశాలు గురువారం ప్రారంభమ య్యాయి. మాజీ గవర్నర్ ఆర్.ఎన్. రవి హయాంలో అధికారిక కార్యక్రమాల క్రమం విషయంలో జరిగిన వివాదాలను గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ఆర్లేకర్ పునరావృతం చేస్తారేమోనని రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్న తరుణంలో రాష్ట్ర గీతం 'తమిళ్ తాయ్ వాళ్తు'తో సమావేశాలను ప్రారంభించి సంప్రదాయాన్ని కొనసాగించారు. అయితే, సంప్రదాయానికి భిన్నంగా ఆ వెంటనే జాతీయ గీతాన్ని ఆలపించారు. సాధారణంగా గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత మాత్రమే జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. దీంతో ఈ నిర్ణయం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అనంతరం గవర్నర్ ఆర్వీ ఆర్లేకర్ తన ప్రసంగం ప్రారంభించారు. టీవీకే ప్రభుత్వ రోడ్ మ్యాప్‌ను గవర్నర్ చదివి వినిపించారు. జనగణనలో భాగంగా కులగణను పూర్తి చేయాలని, రాష్ట్రంలో సామాజిక న్యాయ సర్వే నిర్వహణకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని ప్రకటించారు. సామాజిక న్యాయానికి అన్ని వర్గాలకు తగిన ప్రాతినిధ్యం అవసరమని, జాతీయ కుల గణన పూర్తయిన తర్వాత దీనిని అమలు చేస్తామని ఆయన తన ప్రసంగంలో స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగంలో కేంద్ర-రాష్ట్ర సంబంధాలు ఒక ప్రధాన అంశంగా నిలిచాయి.

### ఆక్వా రంగాన్ని పరిరక్షించే

# బాధ్యత కూటమి ప్రభుత్వానిదే

**అమరావతి, జూన్18:** ఆక్వా ఫీడ్ ధర తగ్గించాలని తయారీదారులను సీఎం చంద్రబాబు నాయుడు కోరడంతో వారు సానుకూలంగా స్పందించారు. దీంతో ఆక్వా రైతులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నిర్దేశించడంతో ఆక్వా ఫీడ్ ధర కేజీకి రూ.4 తగ్గించేందుకు తయారీదారులు అంగీకరించారు. దీంతో కేజీ ప్రస్తుతం రూ.112 నుంచి రూ.108కి ఫీడ్ ధరలు తగ్గనున్నాయి. ఆక్వా, టొబాకో, మామిడి రైతుల సమస్యలపై గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్వా రైతుల తోపాటు ఫీడ్ తయారీదారులతో ఆయన సమావేశమయ్యారు. ఆక్వా సాగుకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇవ్వడంపై ముఖ్య మంత్రికి రైతులు ధన్యవాదాలు తెలిపారు. గోదావరి జిల్లాలకే పరిమితమైన ఆక్వా సాగును శ్రీకాకుళం జిల్లా నుంచి నెల్లూరు



జిల్లా వరకు తీర ప్రాంతం పొడవునా విస్తరించేలా చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతోందని ఈ సందర్భంగా రైతులు తెలి పారు. గత ప్రభుత్వ హయాంలో ఫీడ్ ధరలు ఆరు సార్లు పెంచారని గుర్తు చేశారు. అయినా నాటి ప్రభుత్వం ధర తగ్గింపుపై చొరవ తీసుకోలేదని ఈ సందర్భంగా సీఎం చంద్ర బాబు దృష్టికి ఆక్వా రైతులు తీసుకెళ్లారు. తాము ఎప్పుడూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించ లేదని.. ఇటీవల కొందరు రైతుల ముసుగులో రాజకీయం చేశారని సీఎంకు ఆక్వా రైతులు వివరించారు. 2019లో కేజీ ఫీడ్ ధర రూ.87.80 ఉంటే గత ప్రభుత్వం దిగిపోయే నాటికి అది రూ.107.80కి చేరిందని సీఎం చంద్రబాబుకు రైతులు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫీడ్ ధర రూ.5.80 తగ్గించిందని రైతులు గుర్తు చేశారు. ఉత్పత్తి వ్యయం తగ్గించుకుని మరింత లాభాలు పొందేలా చర్యలు చేపట్టాలని రైతులకు సీఎం సూచించారు. లక్షలాది మంది ఆధారపడిన ఆక్వా రంగాన్ని పరిరక్షించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని ఈ సందర్భంగా రైతులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# బీబీ ఒకసారి ఆలోచించండి..

## మీకు కావాల్సినదే దక్కింది

### డొనాల్డ్ ట్రంప్



**అమెరికా :** ఇరాన్ దేశాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందం ఇజ్రాయెల్‌కు ఉన్న అతిపెద్ద భద్రతా ప్రమాదాన్ని(అణ్వాయుధ ముప్పు) తొలగిస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఈ ఒప్పందంతో ఇజ్రాయెల్‌కు ఇరాన్ నుంచి అణు దాడి జరిగే ప్రమాదం తగ్గిపోయిందని చెప్పారు. ఒప్పందంపై సంతకం చేయడానికి ముందు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూతో జరిగిన సంభాషణను అగ్రరాజ్య అధ్యక్షుడు వెల్లడించారు. జీ7 సదస్సు కోసం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ట్రంప్ మాట్లాడుతూ.. 'బీబీ(నెతన్యాహూ).. ఒకసారి ఆలోచించండి. మీరు కోరుకున్న అత్యంత ముఖ్యమైన అంశమిదే. ఇక మీ దేశంపై అణు బాంబు ముప్పు ఉండదు. ఇరాన్ ఒకే ఒక్క అణు బాంబును ఇజ్రాయెల్ మధ్యలో ప్రయోగించినా దేశం తీవ్ర ప్రమాదంలో పడేది. ఇప్పుడు ఆ ప్రమాదం తొలగిపోయింది' అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందంతో ఇజ్రాయెల్ సంతృప్తిగా ఉందని పేర్కొన్నారు. అగ్రరాజ్యం మద్దతు లేకుండా ఇజ్రాయెల్ భద్రత సాధ్యంకాదన్న ట్రంప్.. తాను అధ్యక్షుడిగా తీసుకున్న నిర్ణయాలు ఆ దేశానికి ఎన్నో ప్రయోజనాలు చేకూర్చాయని చెప్పుకొచ్చారు.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



# పేదల ఆత్మగౌరవమే కాంగ్రెస్ లక్ష్యం



● ప్రభుత్వ శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్, విశాలజ్యోతి:** పేదల పక్షాన నిలబడి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ఓబ్లాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత ఏడాది మన నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో ఇండ్లు రానున్నాయని స్పష్టం చేశారు. పేదలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా, సమాజంలో గౌరవప్రదమైన స్థానం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల వరకూ చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, గ్రామ సర్పంచ్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కుర్మయ్య, ఉప సర్పంచ్ చంద్రకళ, నాయకులు రామచంద్రయ్య , శ్రీనివాస్ యాదవ్, మాధవ రెడ్డి, రఘు నాయక్, మల్లు అనిల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, వెంకట్ రాములు, గోవింద్ యాదవ్, దాసు, కోడూరు రవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖాధికారిని
## మర్యాదపూర్వకంగా కలిసిన టిపిటిఎఫ్ సంఘం



**కామారెడ్డి జిల్లా, విశాలజ్యోతి:** కామారెడ్డి జిల్లాకు నూతనంగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారిని ఈరోజు జిల్లా మరియు మండల బాధ్యులందరూ వారిని మర్యాదగాపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి వారిని సన్మానించడం జరిగింది అదేవిధంగా విద్యాశాఖలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ అదేవిధంగా జిల్లాలో కొనసాగుతున్న అక్రమ డిప్టేషన్లపై చర్య తీసుకోవాల్సిందిగా వారిని కోరడం జరిగింది అలానే అన్ని సంఘాలతో కలిపి కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలని డీఈవో ని కోరడం జరిగింది వారు స్పందించి అక్రమ డిప్రెషన్లకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని మరియు వాటిని తక్షణమే పరిష్కరిస్తానని వారు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చింతల లింగం, ప్రధాన కార్యదర్శి చింత ల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షురాలు నళిని దేవి, టి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు నరేందర్, గోపు శ్రీనివాస్, సోలేటి నారాయణ, విజయ శ్రీ, రాజ శేఖర్, సునీల్ కుమార్, ఫెడరేషన్ సీనియర్ బాధ్యులు ప్రకాష్,లింగంపేట బాధ్యులు హరీష్, కామారెడ్డి మండల అధ్యక్షులు గ్యార బాబయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, సదాశివ నగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్‌లు పాల్గొన్నారు.

# పాఠశాలను జిల్లాకే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారు



● విద్యార్థులుకు పాఠ్యపుస్తకాలు పంపిణీ
● ప్రీ ప్రైమరీ తరగతిని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ .

**కామారెడ్డి జిల్లా, విశాలజ్యోతి:** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి ప్రాథమిక పాఠశాల బుధవారం గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు అనంతరం పాఠశాలను ప్రీ ప్రైమరీ తరగతి గదిని ప్రారంభించారు. అనంతరం అక్షరాభ్యాసం చేయించిన గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్. ఈ సందర్భంగా సర్పంచ్ గైని శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులను. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుకు దోహదం చేసేలా జ్ఞానమైన విద్య బోధన అందిస్తున్నారన్నారు. గ్రామ ప్రజలు కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నారని. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దానే రాజయ్య పంచాయతీ కార్యదర్శి సునంద. వార్డ్ మెంబర్లు మరియు ప్రధానోపాధ్యాయులు వీరమల్లు మురళి ఉపాధ్యాయులు జి సువర్ణ. ఎస్ నవీన కుమారి. ఎం నాగ సుష్మ. స్కూల్ చైర్మన్ నిర్మల మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మార్క్సిస్టు దృక్పథం ద్వారానే మతోన్మాదాన్ని అడ్డుకోగలం




● వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తీగల జీవన్ కుమార్
● డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం


**వరంగల్ జిల్లా, విశాలజ్యోతి:** వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ పద్మశాలి కమ్యూనిటీ హాల్ (కామ్రేడ్ మాధవన్న నగర్)లో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి. ఈ రాజకీయ శిక్షణ తరగతులను తీగల జీవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడుదారులకు కట్టబెడుతున్నదని, డోనాల్డ్ ట్రంప్‌కు మోకరిల్లి దేశ సార్వభౌమాధికారాన్ని, దేశ ప్రయోజనాలకు తూట్లు పొడుస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ఈ దేశానికి విశ్వ గురువు కాదని ఈ దేశానికి పట్టిన విషపురుగన్నారు. సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ చంద్రన్న పాల్గొని మాట్లాడుతూ దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరిగిపోతూ, రూపాయి విలువ పతనం అవుతూ, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతూ ప్రజలు అనేక అవస్థలు పడుతున్న మోడీ ప్రభుత్వానికి దేశ ప్రయోజనాల పట్ల, ప్రజల సంక్షేమం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలోని విద్యార్థి, యువత మార్క్సిస్టు దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, దేశభక్తి ముసుగులో బిజెపి దాని అనుబంధ సంస్థలు కొనసాగిస్తున్న మత టెర్రరిస్టు చర్యలను, మారణహోమాలను, పేపర్ లీకేజీలను, స్త్రీలపై అత్యాచారాలను, ప్రశ్నించే వారిపై భౌతిక దాడులను దేశ ప్రజలంతా సంఘటితంగా ప్రతిఘటించాలని, దేశంలో లౌకిక, ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు చిర్ర సూరి, నగర కార్యదర్శి మైదం పాణి, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి బోయినపల్లి అజయ్, మాస్ లైన్ డివిజన్ నాయకులు ల్యాదల్ల ఎల్లయ్య, ఉసిల్ల రాజన్న, బోల్ల రమేష్, సాగర్, సాబిరి కానీ మోహన్, చంటి, మురళి, దయాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థుల ట్రూ హెల్పింగ్ హాండ్స్ చేయూత



**హైదరాబాద్, విశాలజ్యోతి:** ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, బొప్పాలి వెంకటేష్ అన్న గారి చేతుల మీదుగా నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులు సాయి చరణ్ (9వ తరగతి) మరియు రక్షిత (8వ తరగతి) వారికి విద్యా సామగ్రిగా మొత్తం 50 ప్లెయిన్ నోట్‌బుక్స్ అందజేయడం జరిగింది. ఆర్థిక పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా, చదువుపై ఉన్న వారి ఆశయాలు మాత్రం తగ్గకూడదనే ఉద్దేశ్యంతో ఈ చిన్న సహాయాన్ని అందించాము. విద్యార్థుల చదువుకు తోడ్పాటుగా అందించిన ఈ నోట్‌బుక్స్ వారి విద్యా ప్రగతికి దోహదపడాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము. ఒక విద్యార్థికి అందించిన చిన్న సహాయం, అతని భవిష్యత్తును వెలిగించే పెద్ద దీపంగా మారవచ్చు." సమాజంలో మనం చేసే చిన్న సహాయం కూడా ఎవరో ఒకరి జీవితంలో గొప్ప మార్పుకు నాంది కావచ్చు. అందుకే ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అవసరమైన వారికి చేయూతనివ్వాలని మనవి. ఈ కార్యక్రమంలో ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్, జాయింట్ సెక్రెటరీ బైకానీ శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సమావేశంలో డాక్టర్.పరంజ్యోతి



**వరంగల్ జిల్లా, విశాలజ్యోతి:** లక్నో లోని వరల్డ్ యూ నిటీ కన్వెన్షన్ సెంటర్ డబ్ల్యు సి సి సిటీ మాంటెస్సోరి స్కూల్ సి ఎం ఎస్ కాన్పూర్ రోడ్ క్యాంపస్‌లో జూన్ 18 నుండి 20, 2026 వరకు నిర్వహించనున్న 17వ ఎడ్ లీడర్‌షిప్ ఇంటర్నేషనల్ రౌండ్‌టేబుల్ కార్యక్రమానికి నిసా నేషనల్ ఇండిపెండెన్స్ స్కూల్ అలయన్స్ జాతీయ ఉపాధ్యక్షులు ఓయాసిస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జె.ఎస్. పరంజ్యోతి కి విశిష్ట వక్తగా ఆహ్వానం అందింది. గ్రోయింగ్ ద ఇంటర్ లైఫ్ ఇన్ ఏజ్ ఆఫ్ ఏఐ అనే ప్రధాన అంశంతో జరుగుతున్న ఈ అంతర్జాతీయ సదస్సులో విద్యార్థుల మేధో వికాసంతో పాటు భావోద్వేగ, నైతిక మరియు ఆధ్యాత్మిక వికాసంపై డాక్టర్ జె ఎస్ పరం జ్యోతి ప్రసంగించారు భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలు, పాఠశాల నాయకులు, విధాన నిర్ణేతలు, పరిశోధకులు మరియు ఆవిష్కర్తలు ఈ వేదికలో పాల్గొన్నారు.డాక్టర్.జె.ఎస్. పరంజ్యోతి బ్రేకింగ్ ద మౌల్డ్ బోల్డ్ ఎక్స్పరిమెంట్స్ దట్ వర్క్ అనే అంశంపై తన అనుభవాలు, విద్యా నాయకత్వ దృక్పథం, విలువల ఆధారిత విద్య మరియు సమగ్ర బాల వికాసంపై పలు విషయాలను వివరించారు ఆధునిక విద్య నైపుణ్యాలను డిజిటల్ యుగంలో అనుసరించవలసిన పద్ధతులను తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద పాఠశాలగా గుర్తింపు పొందిన సిటీ మాంటెస్సోరి స్కూల్ సి ఎం ఎస్ మరియు గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ జి ఈ టి ఐ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

# ఖమ్మం బాలికకు అండగా ప్రభుత్వం



● నిమ్స్‌లో పరామర్శించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, విశాలజ్యోతి:** హైదరాబాద్‌లోని 'నిమ్స్' ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్న ఖమ్మం జిల్లా బాధిత బాలికను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ జస్టిస్ పంచాక్షరి గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల చెక్కును మంత్రి అందజేశారు. బాలిక తోబుట్టువులకు ఉచిత వసతి, విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. బాలిక పూర్తి స్థాయి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, ఆమె భవిష్యత్తు, పునరావాసంపై ప్రత్యేక దృష్టి పెడతామని స్పష్టం చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలను ప్రభుత్వం సహించదని, నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓఝా, నిమ్స్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# సన్నవడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే




● వచ్చే పంట కాలానికి సన్నవడ్లకు బోనస్ చెల్లిస్తాం.
● ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు.

**హైదరాబాద్ , విశాలజ్యోతి:** హైదరాబాద్ అసెంబ్లీ సీఎల్పీ కార్యాలయం లో గురువారం రోజున ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో గౌరవ తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గారు మాట్లాడుతూ ఇక్కడ ఉత్పత్తి అవుతున్న యూరియా ఎరువులను మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు రవాణా చేయడం వల్ల తెలంగాణలో కోరుత ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్, మే మాసాలకు సంబంధించిన 47 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇంకా రాష్ట్రానికి రావాల్సి ఉందని చెప్పారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు ఇద్దరు ఏనాడు పట్టించుకోలేదని విజయ రమణా రావు గారు తెలిపారు. రైతు గోస పేరిట యాత్రలు చేసిన బిజెపి నేతలకు యూరియా సమకూర్చే ఆలోచన లేదన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రైతు సమస్యలను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రైతు గోస ఏమో కాని.. బిజెపి నేతల గోసే చూస్తే జాలి వేస్తోందని చెప్పారు. గతంలో కేసీఆర్ సన్నవడ్లకు ఎన్నడు బోనస్ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్నవడ్లకు ఇస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 2 వేల కోట్ల బోనస్ రైతులకు చెల్లించడం జరిగిందని చెప్పారు. అలాగే, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా వడ్ల కొనుగోళ్లు పూర్తి చేసినట్టు చెప్పారు. రాష్ట్రంలో 75 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను సేకరించడం జరిగిందని చెప్పారు. మార్క్ఫెడ్ ద్వారా 15 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను సేకరించినట్టు చెప్పారు. ప్రభుత్వానికి మక్కల కొనుగోలు వల్ల నష్టం వచ్చినప్పటికీ రైతుల కోసం భరించడం జరిగిందన్నారు. సన్నవడ్లకు మళ్లీ బోనస్ చెల్లించడం జరుగుతుంది అని స్పష్టం చేశారు. వరి పంట వేయవద్దని తమ ప్రభుత్వం ఏనాడు చెప్పలేదని, పంటల మార్పిడి వల్ల భూసారం పెరుగుతుందని అలాగే, పామాయిల్ తోటల పెంపకం లాభసటి వ్యాపారం అని రైతులను చైతన్యం చేయడం జరిగిందని చెప్పారు. భవిష్యత్తు అవసరాల కోసం పామాయిల్ విత్తనాలను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోకుండా రాష్ట్రంలోని తోటల పెంపకం చేయాలని మాత్రమే రైతులకు చెప్పడం జరిగిందన్నారు.

కేటీఆర్, హరీష్ రావులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్నారని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడానికి ఇద్దరు పోటీపడుతున్నారని చెప్పారు.

# ప్రజా సమస్యల సత్వర పరిస్కారంకోసమే 'ముఖాముఖి'




● అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
● ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువచేసేందుకే "ముఖాముఖి' కార్యక్రమం
● ప్రజా వినదులు సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ చేపడతాం
● అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయి
● కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
● ప్రజలతో ఎమ్మెల్యే ముఖాముఖి కార్యక్రమానికి అపూర్వ స్పందన

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** ప్రజా సమస్యల సత్వర పరిస్కారంకోసమే 'ముఖాముఖి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సమస్యలను నేరుగా తెలుసుకోవడంతోపాటు అధికార యంత్రాంగాన్ని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ప్రజలకు చేరువ చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. 'మనకోసం..మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా గురువారం పాల్వంచ మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో 'ప్రజలతో ముఖాముఖీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించింది. వివిధ శాఖల అధికారులు వివిధ ప్రాంతాలలోని లబ్ధిదారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. అక్కడే ఉన్న అధికారులను వాటిని తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. పలురకాల వినతులు స్వీకరించి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులను ప్రజలచెంతకు చేర్చేడుకే తాము "ముఖాముఖి' కార్యక్రమం చేపట్టామని తెలిపారు. దీని ద్వారా ప్రజాసమస్యలు నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని అధికారులను హెచ్చరించారు. మౌలిక వసతుల కల్పనతోనే బస్తీలు గ్రామాలు సమగ్ర అభివృద్ధి చెందుతాయని ఆ దిశగా నియోజకవర్గ వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కొరత లేకుండా చూసేందుకు నిరంతరం పర్యవేక్షిస్తామని భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారులకు చేరినప్పుడే ఆశించిన ఆశయాలు నెరవేరుతాయని వివరించారు. ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా దర్బార్ తరహాలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, తహసిల్దార్ దారా ప్రసాద్, ఇంచార్జ్ కమిషనర్ విజయానంద్ ఎలక్ట్రికల్ అధికారి అబ్దుల్ రెహమాన్, టౌన్ ఎస్సై తోట నాగరాజు, అబ్కారీ సీఐ ప్రసాద్, ఎంపిడిఓ, ఫారెస్ట్ ఆఫీసర్, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లు, నామ కీర్తి, గొర్లె అన్నపూర్ణ, చెరుకు భాగ్యలక్ష్మి, దున్నపోతుల మణి, భవిత, దంతబోయిన నరేష్, నాయకులు పద్మజ, సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, శెనగారపు శ్రీనివాసరావు, రెహమాన్, గిరి, గౌస్ పాషా, మస్తాన్, అహ్మద్ జానీ, కరీం, గొర్లె నరేష్, నామ పండు, ఆలపాటి ప్రసాద్, అల్లి వెంకటేశ్వర్లు వివిధ శాఖల డిఈలు ఏఈలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి చిరునామాగా పాల్వంచను తీర్చిదిద్దుతాం



● రూ.2.30కోట్లతో రాతి చెరువు అభివృద్ధిపనులు
● నియోజకవర్గంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు
● ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా నిరంతర కృషి
● కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** రూ.2.30కోట్ల నిధులతో చేపట్టనున్న రాతిచెరువు ఆధునికరణతో చెరువు రూపురేఖలు మారుతాయని రాతి చెరువు పరిసరాలు ఎంతగానో ఆహ్లాదంగా మారుతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గంలో రూ.2.30 కోట్లతో చేపట్టనున్న రాతి చెరువు అభివృద్ధి పనులకు, అలాగే రూ.76 లక్షల నిధులతో నిర్మించనున్న రెండు నూతన రోడ్ల నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మాట్లాడుతూ రూ.2.30 కోట్లతో రాతి చెరువు సుందరీకరణ పనులు వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణం ఇతర ఆధునీకరణ పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. అభివృద్ధికి చిరునామాగా పాల్వంచను తీర్చిదిద్దుతామని నియోజకవర్గంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు సాగుతున్నాయని వివరించారు. ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా తాము నిరంతర కృషి చేస్తున్నామని నియోజకవర్గ పరిధిలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మరిన్ని నిధులు తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఈ పనుల్లో ఎలాంటి అలసత్వం వహించకుండా పూర్తి నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత కాలవ్యవధిలోగా పనులు ముగించేలా చర్యలు తీసుకుంటామని ఆ మేరకు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు. భవిష్యత్తులో కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రతిపల్లెకు బస్తీకి మౌలిక వసతులు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, తహసిల్దార్ దారా ప్రసాద్, ఇంచార్జ్ కమిషనర్ విజయానంద్ ఎలక్ట్రికల్ అధికారి అబ్దుల్ రెహమాన్, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లు, నామ కీర్తి, గొర్లె అన్నపూర్ణ, కాల్వ భాస్కర్, మణి, దంతబోయిన నరేష్, పద్మజ, సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, శెనగారపు శ్రీనివాసరావు, రెహమాన్, గిరి, గౌస్ పాషా, మస్తాన్, అహ్మద్ జానీ, కరీం, గొర్లె నరేష్, నామ పండు, ఆలపాటి ప్రసాద్, అల్లి వెంకటేశ్వర్లు వివిధ శాఖల డిఈలు ఏఈలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక

# విద్యను వ్యాపారంగా మార్చిన కార్పొరేట్ దోపిడీని అరికట్టాలి




- ఫీజుల దోపిడీ, పాఠ్యపుస్తకాలు-షూ-టై-బెల్ట్ దందాపై చర్యలు తీసుకోవాలి.
- ఓపి, షిఫ్టింగ్, గుర్తింపు లేని విద్యాసంస్థలపై సమగ్ర విచారణ జరపాలి.
- అనుమతి లేకుండా జిల్లా కేంద్రంలో నడిపిస్తున్న ప్రశాంత్ నగర్,
- శ్రీ చైతన్య ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలి.

**హనుమకొండ , విశాలజ్యోతి:** అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్క్లబ్లో ఈ రోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషాబోయిన సంతోష్ మాట్లాడుతూ, విద్య అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, విద్యను సామాజిక బాధ్యతగా అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వాలు నేడు కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుకూల విధానాలు అవలంబించడం వల్ల విద్య పూర్తిగా వ్యాపారంగా మారిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. హనుమకొండ జిల్లాలోని కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు, ముఖ్యంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల నిర్వహణకు సంబంధించి ఓపి, షిఫ్టింగ్ అనుమతులు, గుర్తింపు తదితర అంశాలపై ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయి స్నేహ నగర్, ప్రశాంత్ నగర్ బ్రాంచులకు ఎట్లాంటి అనుమతి స్పష్టంగా లేదు, విద్యా అధికారులు వెంటనే విచారణకు ఆదేశించాలని పూర్తిస్థాయి న్యాయవిచారణ చేసి వెంటనే స్నేహ నగర్, ప్రశాంత్ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలను సీజ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీ చైతన్య పాఠశాలలో విచ్చలవిడిగా పాఠ్య పుస్తకాలు షూట్, బెల్టు, ఉన్న ధరలకంటే రెండు రేట్లు మూడు రేట్లు పెంచి అమ్ముతూ తీవ్ర దూపిడికి పాల్పడుతున్నారని వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, భద్రతతో ముడిపడిన విద్యా సంస్థలు అన్ని ప్రభుత్వ నిబంధనలను పాటిస్తున్నాయా లేదా అనే అంశంపై ప్రభుత్వం, సంబంధిత శాఖలు సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఇటీవల కాలంలో తమిళనాడులో విజయ్ ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ ఫీజుల నియంత్రణ చట్టంపై పటిష్టమైన నిర్ణయం తీసుకొని అమలు చేస్తున్నారు, కానీ తెలంగాణ రాష్ట్రంలో అసలు ఎందుకు లేదని విమర్శించారు. ఇటీవల కాలంలో విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించిన విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం, ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలపై కేసులు పెట్టి ఉద్యమాలను ఆపలేరని, సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, ప్రత్యేక కార్యక్రమాల ఫీజులు, రవాణా ఛార్జీలు, హాస్టల్ ఫీజులు వంటి అనేక రూపాల్లో భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్, యూనిఫార్ములు, షూస్, టైలు, బెల్టులు తదితర వస్తువులను నిర్దిష్ట దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకువస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఊట్కూరి ప్రణీత గౌడు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీపతి వినయ్లు మాట్లాడుతూ విద్యాసంస్థలు విద్య బోధనకు పరిమితం కాకుండా వాణిజ్య కేంద్రాలుగా మారడం దురదృష్టకరమని పేర్కొంటూ, ఫీజుల దోపిడీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి విద్యాసంస్థ ఫీజు నిర్మాణాన్ని బహిరంగంగా ప్రకటించే విధానం తీసుకురావాలని, ఫీజుల పెంపుపై పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక విద్యాసంస్థల్లో తాగునీటి సౌకర్యం లేకపోవడం, మరుగుదొడ్లు దయనీయంగా ఉండటం, తరగతి గదులు సరిపోకపోవడం, ఖాళీ అధ్యాపక పోస్టులు భర్తీ కాకపోవడం, ల్యాబ్లు మరియు లైబ్రరీలు నిర్లక్ష్యానికి గురవడం, హాస్టళ్లలో కనీస వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ప్రభుత్వం కార్పొరేట్ విద్యను ప్రోత్స హించే విధానాలను పక్కనపెట్టి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠ శాలలు మరియు కళాశాలలను ఆధునిక సదు పాయాలతో అభివృద్ధి చేయాలని కోరారు.

విద్యార్థులం దరికీ నాణ్యమైన, ఉచిత, సమాన విద్య అంది ంచడమే ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

యూనివర్సిటీ కార్యదర్శి బుజ్జి జ్యోతి మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులపై పెరుగుతున్న అకాడమిక్ ఒత్తిడి ఆందోళన కరమని పేర్కొన్నారు అసలు అనుమకొండ జిల్లా కేంద్ర అకాడమీలకు ప్రభుత్వ నుండి ప్రత్యేకమైన పర్మిషన్ లేదని, ర్యాంకులు, మార్కుల పేరుతో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత తగ్గిపోతోందని విమర్శించారు. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరి రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత గౌడ్, భాష బోయిన సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్, శ్రీపతి వినయ్, యూనివర్సిటీ కార్యదర్శి బొజ్జు జ్యోతి, జిల్లా సమితి సభ్యులు కందగట్ల అజయ్, మహేష్ చరణ్ పాల్గొన్నారు.

# కిన్నెరసానిని ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం




- వన్యప్రాణులను తిలకించేందుకు ప్రత్యేక సఫారీ ట్రాక్ల ఏర్పాటు
- పర్యాటకులను ఆకట్టుకోనున్న బటర్ ఫ్లై పార్క్
- నియోజకవర్గంలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం
- త్వరలోనే హరిత హోటల్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాలజ్యోతి):** కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.

పాల్వంచ పరిధిలోని కిన్నెరసాని ప్రాజెక్టులో అటవీశాఖ ద్వారా రూ.45 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన మూడు ప్రత్యేక సఫారీ వాహనాలను బటర్ఫ్లై పార్కును ఫీడ్ స్టోరేజ్ షెడ్ను సీసీ రోడ్డును జిల్లా కలెక్టర్ అంకిత్ తో కలిసి గురువారం అయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో మాట్లాడారు.

పర్యాటకులు అడ విలో దాదాపు 8 కిలోమీటర్ల మేర ప్రయాణించి జింకలు వన్యప్రాణులు పక్షులను నేరుగా చూసే లా ప్రత్యేక సఫారీ ట్రాక్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

పర్యాటకులు ఈ సరికొత్త సఫారీ రైడ్, బటర్ఫ్లై పార్కులను సందర్శించి సరికొత్త అనుభూతిని పొందేవిధంగా అన్ని వసతులు అందుబాటులోకి తెచ్చామన్నారు. కిన్నెర సానిలోని బోటింగ్, జింకల పార్కును మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

క్రాస్ రోడ్డులో నిహరిత హోటల్ను త్వరలోనే ప్రారంభించుకోబోతున్నామని దీనికి మరిన్ని నిధులు మంజూరు చేయించి తుదిమెరుగులు దిద్ది ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని అన్ని పర్యాటక ప్రాంతాలను మరింతగా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, జి ల్లా ఫారెస్ట్ అధికారి కృష్ణ గౌడ్, కిన్నెరసాని సర్పం చ్ వజ్ర రామకృష్ణ, సీపీఐ నాయకులు వీసం శెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, వైఎస్ గిరి, శ్రీను, ఖాసీం, బాబు రావు, వెంకన్న చల్ల కృష్ణ, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం




- పాత్రికేయులకు ఎమ్మెల్యే సూచన
- ఘనంగా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాలజ్యోతి):** పాత్రికేయులంతా ఐక్యత ఐక్యతగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రైటర్ బస్తీ ఏరియాలో కొత్తగా తిరిగి రూపుదిద్దుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ ను ఎమ్మెల్యే సాంబశివరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యతగా ఉండి తమ సేవలను అందించడంతోపాటుగా హక్కులను సాధించుకోవాలని పేర్కొన్నారు. ఐక్యతతో ఉంటేనే అభివృద్ధి సాధ్యమని సూచించారు. ఎన్ని యూనియన్లు ఉన్నా సంక్షేమంకు వచ్చేసరికి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా తోపాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు రైల్వే పాసులు ఎప్పుడిస్తారు..!



- ఉన్న సదుపాయాన్ని ఎందుకు తీసివేశారు?
- పాసులు ఇవ్వాలని పలుమార్లు విన్నపాలు
- ఈ ఏడాదైన పాసులు ఇస్తారా?
- స్పందించకపోతే రైల్వే పాసుల కోసం త్వరలో పోరాటం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (విశాలజ్యోతి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి సంబంధించిన అభివృద్ధి సమాచారాన్ని ఆ ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల కార్యక్రమాలను తమ పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేస్తూ సేవలందిస్తున్న కలం కార్మికుల సంక్షేమం గురించి పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు. పోరాటాల ఫలితంగా గతంలో బస్సు పాస్ రైల్వే పాస్ జర్నలిస్టుల సంక్షేమం కొరకు నిధుల కేటాయింపు తదితర సదుపాయాలను సాధించుకోవడం జరిగింది. అయితే ప్రస్తుతం బస్ పాస్ సదుపాయం మాత్రమే కొనసాగుతుందని రైల్వే పాస్ సౌకర్యం రద్దయి అనేక సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు ఆ సదుపాయాన్ని జర్నలిస్టులకు కల్పించాలనే పరిస్థితి నెలకొంది. జర్నలిస్టులకు రైల్వే పాసులు ఇవ్వాలని గతంలో ఎంపీలకు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి ఫలితం లేదు. పాత్రికేయ మిత్రులకు కేంద్రం కొత్త సదుపాయాలను కల్పించాల్సింది పోయి ఉన్న రైల్వే పాస్ సదుపాయాన్ని తొలగించడం అత్యంత దారుణమని జర్నలిస్టుల సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైల్వే పాస్ ల జారీ విషయంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచన చేసి గతంలో ఉన్న సదుపాయాన్ని ప్రస్తుతం కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే త్వరలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కొంతమంది జర్నలిస్టులు స్పష్టం చేస్తున్న పరిస్థితి నెలకొంది.

## రాజ్యాధికార సమరభేరి సభను విజయవంతం చేద్దాం



- జనగామ జిల్లా యూత్ అధ్యక్షులు పిట్టల సురేష్

**జనగామ జిల్లా విశాలజ్యోతి:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ యూత్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలో యువత, విద్యార్థులను కలిసి జూలై 5న భువన గిరిలో నిర్వహించనున్న "రాజ్యాధికార సమరభేరి" సభను విజయవంతం చేయాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్పీ యూత్ జనగామ జిల్లా అధ్యక్షులు పిట్టల సురేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు రాజకీయంగా ఎదగాలంటే రాజ్యాధికారం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఈ పోరాటానికి యువత, విద్యార్థులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. భువనగిరిలో జరిగే రాజ్యాధికార సమరభేరి సభ బహుజన సమాజ భవి ష్యత్తుకు దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక సభగా నిలవబోతుందని తెలిపారు. జనగామ జిల్లా నుండి వేలాదిగా యువత, విద్యార్థులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్రీకృత టెండర్ విధానం నుంచి మినహాయించాలి



- చేనేత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రికి మంత్రి కొండా సురేఖ వినతి

**హైదరాబాద్, విశాలజ్యోతి:** వరంగల్ జిల్లా చేనేత సహకార సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 50కు పైగా చేనేత సహకార సంఘాలకు చెందిన సుమారు 5,000 మంది చేనేత కార్మికులు గత మూడు దశాబ్దాలుగా రాష్ట్ర వస్త్రోత్పత్తి రంగానికి వెన్నెముకగా నిలుస్తున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యాసంస్థలు మరియు ఇతర ప్రభుత్వ విద్యాసంస్థలకు అవసరమైన బెడ్షీట్లు, కార్పెట్లు, యూనిఫాంలు తదితర వస్త్ర ఉత్పత్తులను నిరంతరంగా సరఫరా చేస్తూ వేలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ఉపాధి, సంక్షేమం మరియు చేనేత రంగ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, చేనేత ఉత్పత్తులను కేంద్రీకృత టెండర్ విధానం నుంచి మినహాయించాలని, వారి న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి రాష్ట్ర మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు వినతిపత్రం అందజేశారు.

చేనేత ఉత్పత్తులను కేంద్రీకృత టెండర్ విధానం నుంచి మినహాయించడం ద్వారా వేలా ది మంది చేనేత కార్మికుల ఉపాధిని పరిరక్షించ వచ్చని మంత్రి కొండా సురేఖ గారు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు.

## ఆదివాసిల సంక్షేమం కొరకు పోలీస్ శాఖ కృషి



- డీఎస్పీ అరుణ్ కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** వలస ఆదివాసీ ప్రజల సంక్షేమం అభివృద్ధి కొరకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని డి.ఎస్.పి అరుణ్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలం గద్దమడుగు గోత్తికోయ గుంపు, కొత్తపల్లి గ్రామంలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని వలస ఆదివాసీల సంక్షేమం అభివృద్ధి కోసం పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని తెలియజేశారు. గంజాయి మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలను గ్రామస్తులకు వివరించి ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లుగాని వినియోగిస్తున్నట్లుగాని తెలిస్తే సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేయవలసిందిగా కోరారు. ఓటీపీలు ఎవరికి షేర్ చేయవద్దని అనవసర లింకులు క్లిక్ చేయవద్దని సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్లు ధరించాలని రోడ్డు భద్రత పై అవగాహన ఉండాలని సూచనలు చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు గృహ అవసర వస్తువులను పిల్లలకు పలకలు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య, ఎస్సై జగన్మోహన్ చారి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయకపోవడం దురదృష్టకరం




- టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్.

**సూర్యాపేట, విశాలజ్యోతి:** సూర్యాపేటలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం రిజర్వేషన్ కల్పించాలని విద్యా హక్కు చట్టం స్పష్టంగా పేర్కొంటుందని తెలిపారు. సంపన్నులు, నిరుపేదలు అనే తేడా లేకుండా అందరికీ నాణ్యమైన విద్య అందించడమే ఈ చట్టం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అయితే అనేక ప్రైవేట్ పాఠశాలలు విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయడం లేదని, దీంతో పేద విద్యార్థులు ఫీజుల భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేటలో సుమారు 75 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నట్లు గుర్తించామని, అవి అధిక ఫీజులు వసూలు చేస్తే తెలంగాణ రాజ్యాధికార పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. పేద విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం తమ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు చట్టబద్ధంగా లభించాల్సిన రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సూర్యాపేటలోని కొన్ని పాఠశాలలు అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు పార్టీ దృష్టికి వచ్చిందని, అలాంటి యాజమాన్యాలపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తమ విద్యార్థి విభాగం తల్లిదండ్రులకు అందుబాటులో ఉండి, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షు డు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరా జు, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి నారాయ ణదాసు కవిత, విద్యార్థి విభాగం అధ్యక్షుడు మా మిడి శోభన్, జిల్లా యువజన అధ్యక్షుడు కోలా కరుణాకర్, లింగాల సైదులు, సూపర్ సైదులు, నేలచర్ల మధు, దీపమల, రంప శ్రీదేవి, కుంభం వెంకన్న, మధు, రఘు, శేఖర్, విజయ్, గౌస్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక

## ఉద్యోగాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం


# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**వరంగల్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న విద్యార్థి, నిరుద్యోగులను ఉద్యోగార్థులుగా తీర్చిదిద్దేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి చే ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, గండ్ర రమణా రెడ్డి చేతుల మీదుగా హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని శాఖల్లో కలిపి లక్షా 67 వేల ఉద్యోగాలు ఇచ్చింది.పరోక్షంగా ప్రయివేటు రంగంలో స్వాతంత్ర్య భారత దేశంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగాలు కల్పించార న్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఉన్న ప్రయివేటు కంపెనీలు తరలి వెళ్లే పరిస్థితి వచ్చి ఎక్కడా ఉద్యోగ కల్పన జరగడకపోవడం దుర్మార్గం అన్నారు. ప్రతిఅ రెండేళ్లకోసారి పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేసుకోవడం బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక అనవాయితీగా ఉండేది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 30 నెలల కావొస్తున్నా ఒక్క పోలీస్ ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని మండిపడ్డారు. విద్యా రంగాన్ని సైతం నిర్వీర్యం చేసే కుట్ర సాగుతుంది. ఇప్పటి వరకు ఏ ఒక్క యూనివర్సిటీలో కూడా అధ్యాపక పోస్ట్ లు భర్తీ చేయడం లేదు.ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి అని నోటికొచ్చిన హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ప్లేట్ పిరాయించారని మండిపడ్డారు. నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఉన్నత విద్యావంతుడు నిరుద్యోగ యువత సమస్యలు నిత్యం వారు పడే కష్టాలు చూసే వ్యక్తి కాబట్టి మీ అందరి కోసం యాప్ ను రూపొందించిన ఉచితంగా మీకు అందించడం నిజంగా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, టీఎస్జ్ వోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రొఫెసర్ తిర్నారి శేషు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుకుమార్, ప్రముఖ న్యూరో వైద్యులు నవీన్ ఉన్నారు.

## యూరియా యాప్ రద్దు చేయాలని

# మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ధర్నా





**నిజామాబాద్ :** యూరియా యాప్‌ను తక్షణం తొలగించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా వేల్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆందోళనకు దిగారు. రైతులు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమానికి హాజర య్యారు. మాజీ మంత్రి నేతృత్వంలో జాతీయ రహదారిపై నేతలంతా కలిసి బైఠాయించారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉసురు పోసుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కొత్త తరహా యూరియా పంపిణీ వ్యవస్థను తీసుకువచ్చిందని మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. దుకాణాల్లో లేని యూరియా బస్తాలు యాప్ ద్వారా ఎలా రైతులకు అందుతాయని ప్రశ్నించారు. యాప్ వల్ల గ్రామాల్లో రైతులు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు

## నెల్లుట్ల ఫ్లైఓవర్ వద్ద ఘోర ప్రమాదం

# లారీ ఢీకొని ముగ్గురు దుర్మరణం





**జనగామజిల్లా:** లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపం లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హనుమ కొండ–హైదరాబాద్ జాతీయ రహదారిపై లారీ ఢీకొనడంతో ముగ్గురు దుర్మరణం చెందారు. ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల మండలానికి చెందిన జాట్ రోహిత్ (22) హైదరాబాద్ నుంచి బొలెరో వాహనంలో సామాన్లు తీసుకుని వస్తుండగా నెల్లుట్ల ఫ్లైఓవర్ సమీపంలో టైర్ పంక్చర్ అయింది. దీంతో గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికి చెందిన తన డ్రైవర్‌ను జాకీ తీసుకుని రావాలని రోహిత్ చెప్పాడు. ఈ క్రమంలో దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన దొనికెన్ని రాజేందర్ (27) తన లారీలో హనుమకొండ వైపు వెళ్తూ వీరిని గమనించి సాయం చేసేందుకు రోడ్డుపక్కన వాహనాన్ని ఆపాడు. ముగ్గురూ కలిసి బొలెరో వాహనం వద్ద ఉండగా, హనుమకొండ వైపు నుంచి అతివేగంగా వచ్చిన మరో లారీ వెనుక నుంచి బొలెరోను ఢీకొట్టింది.ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. లారీ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. మాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జనగామకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డివైడర్ ఎక్కి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టిన కారు

## ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి



**హైదరాబాద్:** హైదరాబాద్ శివారులో రాజీవ్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తుర్కపల్లి సమీపంలోని మురహరిపల్లి వద్ద కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వేగంగా వెళ్నన్న ఓ కారు డివైడర్ ఎక్కి. ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ప్రమాద సమయంలో హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్నది.ఈ రోడ్డు ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.

## బాన్సువాడ మున్సిపాలిటీ లో ఎస్సీ కార్పొరేషన్

## రుణాల కోసం లబ్ధిదారుల ఎంపిక



**బాన్సువాడ జూన్ 18 :** బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఎస్సీ కార్పొరేషన్ కింద రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ కార్పొరేషన్ కింద 6 యూనిట్లు మంజూరైనట్లు మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు.ఆరు యూనిట్ల లలో 3 త్రీ వీలర్స్ ప్యాసింజర్ ఆటో, గూడ్స్ ఆటోలు 60 శాతం సబ్సిడీపై, 3 ద్విచక్ర వాహనాలు ఇద్దరికీ 60 శాతం సబ్సిడీ, మహిళా కోటాలో 33.33 శాతం కింద ఒక ద్విచక్ర వాహనంతో పాటు ఒక యూనిట్ వ్యవసాయా పంపు సెట్ మోటార్, రెండు గేదెలు లతో కూడిన 6 యూనిట్లు మంజూరు కోసం లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ లో యూనిట్లకోసం 24 దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్ రెడ్డి, కెనరా బ్యాంక్ మేనేజర్ సిద్ధార్థ మహాపతర, ఎస్సీ కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ నరేష్, పాల్గొన్నారు.

## వర్షాలు సంవృద్ధిగా కురవాలని

# వన దేవతకు ఆదివాసుల పూజలు



**నార్నూర్ :** ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం రాంపూర్‌లో ఆదివాసులు అకాడి పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సమీపంలోని శివారులో వన దేవత కు సాంప్రదాయ పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పశువులకు కొత్తగా చిగురించిన మేతను తినిపించారు.వర్షాలు సమృద్ధిగా కురువాలని , పంట దిగుబడి రావాలని, మూగజీవాలకు, పశు కాపర్లకు విష జంతువుల నుంచి ఎలాంటి హాని కలుగకుండా రక్షణ కల్పించాలని వన దేవతకు వేడుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హెచ్ కె జంగు పటేల్, దేవారి రూప్ దేవ్, జగ్గేరావు, సీతారాం, దేవ్ రావు, పాండు, దాది రావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అద్దె కరువై వేములవాడలో

## వీధిన పడిన కుటుంబం



**వేములవాడ, జూన్ 18 :** కనీస అద్దె కరువై వేములవాడ పట్టణంలో ఓ కుటుంబం వీధిన పడింది. జగిత్యాల జిల్లా ఎకిన్ పూర్ చెందిన సతీష్ తో రామిడి మానసకు వివాహం కాగా వారి దాంపత్య జీవితంలో ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. అయితే గత ఎనిమిది సంవత్సరాలుగా భర్త పట్టించుకోకపోవడంతో తన కూతురు కుమారుడుతో పాటు కన్నతల్లి వరలక్ష్మితో కలిసి వేములవాడ పట్టణంలో కూలి నాలి చేసుకుంటూ జీవనోపాధి పొందుతోంది. దుకాణాలలో పనిచేస్తూ జీవనోపాధి పొందుతుండగా వచ్చే అరకొర జీతంతో అద్దెకు ఉండడం కూడా భారంగా మారింది. అయినప్పటికీ భగవంత రావు నగర్ లోని ఒక పాత ఇంటిలో అద్దెకు ఉండగా వర్షాకాలం నేపథ్యంలో పాడుబడిన నివాసాల్లో జన సంచారం ఉండకూడదని మున్సిపల్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో వెంటనే ఈ కుటుంబాన్ని అక్కడి నుండి బలవంతంగా ఇల్లు ఖాళీ చేయించారు. వర్షం వచ్చి ఇల్లు కూలడం ఏమో కానీ ప్రస్తుతం ఈ కుటుంబం మాత్రం వీధిన పడింది.ఇక పది రోజులుగా అద్దె ఇంటి కోసం వెతుకుతుండగా రూ.3వేల పైగా మాత్రమే అద్దె గదుల ధరలు ఉండడంతో అంత చెల్లించలేని దీనస్థితిలో ఉండి తక్కువ ధరకు ఒకే గది కావాలని తిరుగుతున్న అద్దె గది దొరకకపోవడంతో వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఓపెన్ జిమ్ లో తమ ఇంటి సామాను అంతటినీ పెట్టుకొని కుటుంబంతో సహా బిక్కుబిక్కుమంటూ గడుపుతోంది. నిలువ నీడలేని తన కుటుంబానికి ప్రభుత్వం కనీసం ఉండడానికి ఒక గూడైనా కల్పించాలని మానస అధికారులను వేడుకుంటోంది.

## విద్యార్థులు విద్యా ప్రమాణాలు

## పెంపొందించుకోవాలి డీఈవో ప్రశాంత్ రెడ్డి



**చిగురుమామిడి, జూన్ 18 :** విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి (డీఈవో) ప్రశాంత్ రెడ్డి అన్నారు. చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట గదులను, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, పాఠ్యపుస్తకాలు, నోట్స్ పంపిణీ, ల్యాబ్, మొదలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలన్నారు. సెల్ఫోన్, సినిమాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయప్రద, ఉపాధ్యాయులు మంజుల, శ్రీదేవి, సరిత, భాషబత్తిని ఓదెలు కుమార్, తిరుపతి, వేణు, సూర్య ప్రకాష్, పవన్ కుమార్, చారి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్

## కేటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన



**రాజన్న సిరిసిల్ల, జూన్ 18:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో గురువారం బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి టీ హరీష్ రావు పర్యటించారు. సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు తనయుడు ఆశ్విన్ రావు ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. అశ్విన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సిరిసిల్ల లోని జిల్లా దహన లో తంగళ్ళపల్లి మండలం కేసీఆర్ నగర్ లో పానీపూరితిని తీవ్ర అస్వస్థకు గురైన చిన్నారులను దవాఖానలో పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.
అనంతరం సిరిసిల్లలోని సీనియర్ జర్నలిస్ట్ టీవీ నారాయణను పరామర్శిం చారు. ఇటీవలే టీవీ నారాయణ తల్లి వెంకట లక్ష్మి మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమా ల్లో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్ ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సిం గరావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్,బొల్లి రామ్మోహన్, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.

PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక

# తుని చిన్నారి అదృశ్యం కేసులో ఇంటి వద్ద జ్యోతిష్యుడి హల్‌చల్

**అమరావతి :** కాకినాడ జిల్లా తునిలో తమ బిడ్డ కనిపించడం లేదని తల్లిదండ్రులు గత 13 రోజులుగా తీవ్ర ఆందోళనలో ఉంటే ఓ జ్యోతిష్యుడి అక్కడికి చేరుకుని తీవ్ర హల్‌చల్ చేశాడు.తాను తెలంగాణ గద్వాల్ నుంచి వచ్చినట్లు ఆ జ్యోతిష్యుడు పరిచయం చేసుకుని చిన్నారి జ్ఞానేశ్వరి త్వరలో తిరిగి వస్తుందని ఆశ కలిగిస్తూ ఒకసారి, పాప భూదేవతలో ఉందని మరోసారి భయపెట్టేలా చేసిన మాటలతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు.రాత్రంతా జ్యోతిష్యుడు వద్దన్నా ఇంటి డాబాపై పడుకోవడం భయందోళనకు గురయ్యామని చిన్నారి తల్లి మీడియాకు వివరించింది. నిలదీసిన వారికి సీఎం పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడ్డారని స్థానికులు వెల్లడించారు.ఈ నెల 6న మధ్యాహ్నం చిన్నా రి జ్ఞానేశ్వరి ఇంటి ముందు నుంచి కొంత దూరం వెళ్లిన దృశ్యం ఇంటి వద్ద అమర్చిన సీసీ కెమెరాల్లో నమోదయ్యింది . చిన్నారితో పాటు పెంపుడు కుక్క కూడా మూడు రోజుల



తరువాత ఇంటికి వచ్చింది.చిన్నారి అదృశ్యంపై అప్పటికే పోలీసులు సమీప ప్రాంతాల్లో జల్లెడ పట్టారు. కుక్కకు అమర్చిన ట్రాకర్ ద్వారా చిన్నారి ఆచూకి కోసం ప్రయత్నించి విఫలమయ్యారు. చివరకు కుక్క ఆహారం తీసుకోక పోవడం వల్ల మరణించడంతో పోలీసులకు చిన్నారి ఆచూకి మరింత కష్టమైంది. అప్పటి నుంచి పోలీసులు పెద్ద ఎత్తున బలగాలతో గాలింపు చర్యలు చేపట్టినా ఇప్పటి వరకు జ్ఞానేశ్వరి జాడ తెలియరాలేదు.

# అబ్బాయి నుంచి అమ్మాయిగా మారి అమాయకులను బురిడి కొట్టించి దోపిడీ

**అమరావతి :** అతడి పేరు మోహన కృష్ణ కాని అడ్డదారిలో డబ్బు సంపాదించాలన్న లక్ష్యంగా అమ్మాయిగా మారి మధు శ్రీ గా పేరు మార్చుకొని ప్రజలను నిలువుదోపిడీ చేసి కోట్లు గడించాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే... అన్నమయ్య జిల్లా మదనపల్లిలోని శివాజీనగర్‌కు చెందిన మోహన కృష్ణ కొన్నేళ్ల క్రితం ఇంటి నుంచి వెళ్లి పోయి అమ్మాయిగా మారి ఇంటికి తిరిగివచ్చాడు.అప్పటి నుంచి చీరకట్టుతో అందంగా ముస్తాబు అవుతూ మగాళ్లకు వలపు వల విసిరి కొందరిని మోసం చేయగా, పూజలు, గుప్త నిధుల పేరుతో మరికొందరిని మోసం చేశాడు. మీ ఇంట్లో ప్రేతాత్మలు ఉన్నాయి. వాటిని తొలగిస్తానంటూ మరికొందరి వద్ద డబ్బులు వసూలు చేశాడు. జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన అమాయక ప్రజలను మోసం చేశాడు.ఒక గ్యాంగ్‌ను ఏర్పాటు చేసుకుని పెళ్లిళ్లకు వెళ్లడం, జంటలకు దిష్టి తీసి తరవాత డబ్బులు డిమాండ్ చేయడం,



డబ్బులు ఇవ్వని వారిని బూతులు తిట్టడం, శపించడం, ఎవరైనా ఎదురుతిరిగితే తన వెనుక పోలీసులు, రాజకీయనాయకులు ఉన్నారంటూ బెదిరింపులకు గురి చేయడం వృత్తిగా మార్చుకున్నాడు. మధుశ్రీ చేతిలో మోసపోయిన కొన్ని కుటుంబాలు మీడియా ముందుకు రావడంతో అసలు బాగోతం బయట పడింది.

# చంద్రబాబు దుర్మార్గమైన పాలనకు త్వరలో ముగింపు వైఎస్ జగన్

**అమరావతి :** ఏపీలో అన్యాయమైన పాలనను ప్రజలు భరిస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడి అన్నారు. త్వరలోనే చంద్రబాబు దుర్మార్గమైన పాలనకు ముగింపు పడుతుందని జోస్యం చెప్పారు. గురువారం వైసీపీ కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో రంపచోడవరం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రెండేళ్ల కూటమి పాలనలో అన్ని విధ్వంసమే కొనసాగుతుందని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. చీకటి కొంతకాలమే ఉంటుంది. వెలుగు రాక తప్పదని వెల్లడించారు. మరో ఏడాదిన్నరలో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు.ప్రజల తరుఫున పార్టీ



నాయకులు అండగా నిలబడాలని సూచించారు. పోలవరం ముంపు ప్రాంతాల్లో పరిహారం చెల్లింపుల్లో వివక్ష కొనసాగిస్తున్న ప్రభుత్వంపై పార్టీ పోరాడుతుందని వివరించారు. వైసీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ నేటి కూటమి పాలనలో జరుగుతున్న మోసాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. వైసీపీ ఇచ్చిన హామీలలో 99శాతం అమలు చేసిన ఘనతను సొంతం చేసుకుందని పేర్కొన్నారు.

# చుట్టూ కొండలు పచ్చని చెట్లు కడప క్రికెట్ స్టేడియం అందానికి దేశం మొత్తం ఫిదా

**కడప:**చేరువగా ఎత్తయిన కొండలు, చుట్టూ పచ్చని చెట్లతో అద్భుతంగా ఉన్న ఈ క్రికెట్ స్టేడియం అందాలను చూసి క్రికెట్ అభిమానులతో పాటు నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. ధర్మ శాల క్రికెట్ స్టేడియమా.. లేదంటే న్యూజి లాండ్‌లో ఏదైనా క్రికెట్ గ్రౌండ్‌నా అని అను కుంటున్నారు. అయితే ఇంత అందమైన స్టేడి యం ఉన్నది మన ఆంధ్రప్రదేశ్‌లోనే. అదే కడప క్రికెట్ స్టేడియం. ఈ విషయం తెలియ గానే క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. కడప లాంటి టౌన్‌లో ఇంత అద్భుతమైన స్టేడియం ఉందా అని అనుకుంటున్నారు.

కడప క్రికెట్ స్టేడియం కడప క్రికెట్ స్టేడియానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాత్రి సమయంలో తీసిన కడప స్టేడియం ఏరియల్ వ్యూ వీడియో కూడా ఆకట్టుకుంటోంది. ఆంధ్రా ప్రీమియర్ లీగ్‌కు ఆతిథ్యం ఇచ్చే అవకాశం దక్కడంతో.. కడప స్టేడియం గురించి అందరికీ తెలిసింది. ఇది దేశంలోనే అత్యంత అందమైన క్రికెట్ స్టేడియాల్లో ఒకటి అని చెబుతున్నారు. ఇంకా డెవలప్ చేసి, ఎక్కువ మంది ప్రేక్షకులు ప్రత్యక్షంగా మ్యాచ్ వీక్షించడానికి వీలుగా స్టేడియం కెపాసిటీని పెంచితే.. ఇక్కడ టెస్టులు, వన్డేలు నిర్వహించొచ్చని సూచిస్తున్నారు.ఎప్పుడు ఈ రూట్లోనే వెళ్తుంటా.. కానీ ఈ స్టేడియం ఇంత బాగుంటుందని నాకు తెలీదు. ఏరియల్ వ్యూ చాలా బాగుంది' అని ఓ నెటిజన్ కామెంట్ చేశారు. ఈ స్టేడియం పక్కనే రైల్వే ట్రాక్ ఉం



టుందని.. రైల్లో వెళ్తున్నప్పుడు ఈ ప్రదేశాన్ని చూడటం భలే ఉంటుందని మరో నెటిజన్ తన అనుభవాన్ని చెప్పుకొచ్చారు. అంతా బాగానే ఉంది కానీ.. వేసవిలో ఏపీలో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాల్లో కడప ఒకటి. ఎండా కాలం ఇక్కడ 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయి, అదొక్కటే కొంచెం ఇబ్బంది అని ఓ నెటిజన్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.క్రికెట్‌కు సంబంధించిన అప్డేట్స్‌ను ఎప్పటిక ప్పుడు ఎక్స్ ద్వారా అందించే జాన్స్ అనే వ్యక్తి ' ఆంధ్రా ప్రీమియర్ లీగ్ వేదిక - కడప' అనే క్యాప్షన్‌తో పోస్టు చేసిన ఫొటోకు కొద్ది గంటల్లోనే 10 వేలకుపైగా లైకులు వచ్చాయి. ఈ క్రికెట్ స్టేడియం కడప నగరానికి 10 కిలోమీటర్ల దూరంలోని పుట్లంపల్లె ఏరియాలో ఉంది. వైఎస్ రాజశేఖర రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఈ స్టేడియం పనులకు శ్రీకారం చుట్టారు. ఈ స్టేడియం నిర్మాణానికి వైఎస్ ఫ్యామిలీ రూ. 50 లక్షలు విరాళం ఇచ్చిందని చెబుతారు. ఈ స్టేడియంను ఇటీ వలే ఆధునికీకరించారు. కడప క్రికెట్ అసోసి యేషన్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కలిసి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ కోసం కావాల్సిన వస తులను సిద్ధం చేశాయి. అద్భుతంగా తీర్చిదిద్దిన ఈ స్టేడియాన్ని జూన్ 17న ప్రారంభించారు.

# తిరుమల శ్రీవారి మొదటి గడప దర్శనం రూ.10,500 అవసరం లేదు కేవలం రూ.120కే ఇలా చేస్తే చాలు

**తిరుపతి:**కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం కోసం నిత్యం లక్షలాది మంది తిరుపతికి చేరుకుంటారు. స్వామి వారి దర్శనం కోసం కొండపైకి వెళ్లి.. గంటల తరబడి నిరీక్షించి.. కొన్ని క్షణాల పాటు దర్శించుకుంటారు. అయితే శ్రీవారిని దర్శించుకోవడానికి అనేక రకాల టికెట్లు, సేవలు, దర్శనాలు భక్తులకు అందుబాటులో ఉంటాయి. ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా పూర్తిగా ఉచితంగా సర్వదర్శనం ద్వారా వెళ్లి స్వామివారిని దర్శించుకోవచ్చు. ఇక రూ.300, రూ.500, రూ.10,500 రకరకాల టికెట్లను కూడా బుక్ చేసుకుని శ్రీవారిని దర్శించుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తులకు అవకాశం కల్పించింది.అయితే సాధారణంగా శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులు.. స్వామివారిని జయ, విజయ ద్వారం నుంచి చూస్తారు. కానీ శ్రీవారిని మొదటి గడప నుంచి దర్శనం చేసుకోవాలంటే రూ.10,500 విలువైన శ్రీవాణి టికెట్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇందులో రూ.10 వేలు శ్రీవాణి ట్రస్ట్‌కు వెళ్లగా.. రూ.500 దర్శనం కోసం చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇదే మొదటి గడప




దర్శనాన్ని కేవలం రూ.120తో స్వామివారిని చూసే అవకాశం కూడా ఉంటుంది. అదే ఎలక్ట్రానిక్ ఈ-డిప్. ప్రతీ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు లక్కీ డిప్ ద్వారా వివరాలు నమోదు చేసుకున్న వారిలో కొందరికి మాత్రమే ఈ అదృష్టం దక్కుతుంది.టీటీడీ యాప్, వెబ్‌సైట్‌లో లాగిన్ అయిన తర్వాత శ్రీవారి ఆర్జిత సేవ (ఎలక్ట్రానిక్ డిప్) ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. సాధారణంగా ప్రతీ నెల 18వ తేదీన ఉదయం 8 గంటలకు ఈ ఈ-డిప్ ప్రారంభం అవుతుంది. 20వ తేదీ ఉదయం 10 గంటలకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయి. ఇక అదే 20వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు.. ఈ ఈ-డిప్‌లో సెలెక్ట్ అయిన వారికి మెసేజ్‌లు వస్తాయి. దానికి సంబంధించిన పేమెంట్‌ను చేస్తే.. టికెట్ బుక్ అవుతుంది. దీంతో ఏ రోజు అయితే టికెట్ బుక్ అవుతుందో ఆ రోజు తిరుమలకు వెళ్లి.. శ్రీవారిని మొదటి గడప దగ్గరి నుంచి దర్శనం చేసుకునే అవకాశం ఇస్తారు.ఇక ఈ శ్రీవారి ఆర్జిత సేవ (ఎలక్ట్రానిక్ డిప్)లో మొత్తం 4 రకాల దర్శనాలు ఉంటాయి. సుప్రభాత సేవ, అర్చన, తోమాల సేవ, అష్టాదళ పాద పద్మారాధన అని వేర్వేరు సేవలు ఉంటాయి. ఇందులో అతి తక్కువ టికెట్ ధర సుప్రభాత సేవకు రూ.120గా ఉంటుంది. ఇక తోమాల సేవ, అర్చనకు రూ.220 టికెట్ ధర కాగా.. అష్టాదళ పాద పద్మారాధన టికెట్ ధర రూ.1250గా ఉంటుంది. లక్కీ డిప్‌లో పేరు వచ్చిన వారు.. ఏ సేవ వచ్చిందో ఆ సేవకు సంబంధించిన టికెట్ ధరను చెల్లించి.. టికెట్‌ను కన్ఫామ్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ టికెట్లను 3 నెలల ముందే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అంటే జూన్ నెలలో ఈ డిప్ వేస్తే.. సెప్టెంబర్ నెలలో దర్శనాలు కల్పిస్తారు.

# కృష్ణలంక సాయికృష్ణ ఇంటికి మాజీ సీఎం జగన్ పోలీసులు, జనసేన నేతలపై సంచలన వ్యాఖ్యలు




**విజయవాడ:** విజయవాడకు చెందిన యువకుడు గాదె సాయికృష్ణ మిస్సింగ్ అంశం రాజకీయ మలుపు తీసుకుంది. కృష్ణలంకకు చెందిన సాయికృష్ణను పోలీసులే లాకప్‌లో కొట్టి చంపారనే ఆరోపణల నేపథ్యంలో ఏపీ రాజకీయం వేడెక్కింది. దీనిపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగు తోంది. ఈ క్రమంలో సాయికృష్ణ కుటుం బసభ్యులను మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శించారు. గురువారం మధ్యాహ్నం కృష్ణలంక లోని అతడి ఇంటికి వెళ్లిన మాజీ సీఎం జగన్.. సాయికృష్ణ తల్లిని ఓదార్చారు. ఆమె తో మాట్లాడి, ధైర్యం చెప్పిన జగన్.. అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం అక్కడ జగన్ మీడియాతో మాట్లాడుతూ... "విజయవాడ నడిబొడ్డున దారుణం జరిగింది.. చంద్రబాబు ప్రోత్సహిస్తున్న కొందరు పోలీసుల వల్లే ఇలా జరుగుతోంది.. ఒక సీఐ స్టేషన్ పరిధిలో నెలలో రెండు చావులు.. మే 9 నుంచి సాయికృష్ణ తల్లి తల్లడిల్లిపోతోంది..సాయికృష్ణ ఘటనపై సీబీఐ విచారణ జరగాలి.. సీఐ సస్పెన్షన్ కేవలం కంటితుడుపు చర్య మాత్రమే.. సీఐను అరెస్ట్ చేయకుండా సాయి తల్లితో బేరాలాడుతారా పోలీసులు, జనసేన నాయకులు ఆమెను ప్రలోభపెడుతున్నారు.. ఏసీపీ, సీపీ సహా అందరి పాత్ర తేలాలి" అని డిమాండ్ చేశారు.గత నెల నుంచి సాయికృష్ణ జాడ కనిపించకపోవడంతో దీని వెనుక పోలీసులు ఉన్నారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తమ బిడ్డను పోలీసులే ఏదో చేశారని సాయికృష్ణ తల్లి ఆరోపించారు. పోలీస్ స్టేషన్‌లో పోలీసులే అతడ్ని కొట్టి చంపారని మాజీ మంత్రి అంబటి రాంబాబు సహా వైసీపీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ అంశంపై జాతీయ మానవహక్కుల కమిషన్ కు విజయవాడ మాజీ ఎంపీ, వైసీపీ నేత కేశినేని నాని ఫిర్యాదు చేశారు. అలాగే, లోక్‌భవన్‌కు వెళ్లిన వైసీపీ నేతలు.. డీఎస్పీతో పాటు సాయికృష్ణ అంశంపై గవర్నర్‌కు వినతి పత్రం అందజేశారు.

# భార్య చేతి చివరి గోరు ముద్ద మన చుట్టూ జరిగేదే హార్ట్ టచింగ్ వీడియో

వివాహేతర సంబంధం.. భర్తను హత్య చేసిన భార్య' ఇలాంటి హెడ్డింగ్స్ వార్తలు చూడటం ఇటీవల కాలంలో కామన్ అయిపోయింది. సతీ సావిత్రి లాంటి గొప్ప పతివ్రతల గురించి తెలుసుకుంటూ పెరిగిన ఈ గడ్డ మీద.. పరాయి పురుషుడి మోజులో కట్టుకున్న మొగుణ్ని యముడి దగ్గరకు పార్శిల్ పంపిస్తున్న మోడ్రన్ సతుల గురించి తెలుసుకోవాల్సి వస్తోంది. ఇష్టం లేని పెళ్లి చేసుకోవాల్సి రావడం.. భర్త వేధింపులు భరించలేకపోవడం.. శారీరక సుఖం అందడం లేదనే బాధ.. భర్త ఆస్తిని దక్కించుకోవాలనే దురాశ.. విడాకులు తీసుకుంటే పరువు పోతుందనే భయం.. ఇలా కారణాలు ఏవైనా సరే మహిళలు (ఆ మాట కొస్తే పురుషులు కూడా) తమ భర్తలను హతమార్చడానికి వెనుకాడటం లేదు. అయితే తర్వాత పోలీసులు రంగంలోకి నిజాలు నిగ్గుతేల్చాక.. ఇలాంటి ఆడవాళ్లు రెంటికి చెడ్డ రేవడి అవుతున్నారుమేఘాలయ హనీమూన్ హత్య కేసు, నాగర్‌కర్నూల్ మటన్ సూప్ కేసు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటా రెండా.. బోలెడు కేసులు. దీంతో పెళ్లి చేసుకోవాలంటేనే కుర్రాళ్లు భయపడాల్సిన పరిస్థితి. ఈ అంశం మీద సోషల్ మీడియాలో అనేక వీడియోలు వచ్చాయి. అయితే ఇటీవల వచ్చిన ఓ రీల్ మాత్రం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. వేరే వ్యక్తిని ప్రేమించిన భార్య.. అమాయకుడైన భర్తను వదిలించుకోవడానికి అన్నంలో విషం కలపడం.. ఆ సంగతి తెలిసి కూడా భర్త తినడానికి సిద్ధ పడటం.. తినే సమయంలో నేను నిన్ను బాగానే చూసుకుంటూన్నానా అని అడిగితే అతి భార్య అవునని చెప్పడం.. మరి ఎందుకు విషం కలిపావ్ అని అడగటం.. ఆస్తి పేపర్లు ఆమెకి అప్పగించి.. విషం కలిపిన అన్నం అని తెలిసీ.. ఒక ముద్ద తినిపించమని అడిగి.. ఈలోపే పక్కకు ఒరగడం ఇలా వీడియో చూస్తుంటేనే కళ్లు చెమ్మగిల్లేలా ఉన్నాయి.

# కర్నూలులో రెచ్చిపోయిన వైసీపీ గ్యాంగ్ టీడీపీ కార్యకర్తపై రాళ్లు, కర్రలతో దాడి తీవ్ర గాయాలు

**కర్నూలు:**ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు ముగిసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటికీ క్షేత్రస్థాయిలో రాజకీయ కక్షలు, ప్రత్య ర్థుల దాడుల పర్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల దౌర్జన్యాలు, రౌడీయిజం ఏమాత్రం తగ్గలేద నడానికి నిదర్శనంగా కర్నూలు నగరంలో ఒక భీతావహమైన ఘటన వెలుగు చూసింది. ఓట్ల సవరణ ప్రక్రియలో అధికార పార్టీకి చెందిన అక్రమాలను నిలదీస్తున్నాడనే పాత కక్షలను మనసులో పెట్టుకుని.. తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్త తైజుం బాషాపై వైసీపీ మూకలు అర్ధరాత్రి వేళ ఘోర హత్యాయ త్నానికి పాల్పడ్డాయి. కర్రలు, రాళ్లతో ఇష్టం వచ్చినట్లుగా దాడి చేయగా.. సదరు నేతకు తీవ్ర గాయాలు అయ్యాయి. అలాగే రక్తస్రావం కూడా కాగా.. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు.మాటు వేసి విచక్షణారహి తంగా దాడిబాధితుడి కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. టీడీ పీలో క్రియాశీలక కార్యకర్తగా ఉన్న తైజుం బాషా బుధవారం అర్ధరాత్రి సమయంలో తన నివాసం నుంచి సమీపంలో ఉన్న ఒక కిరాణా దుకాణానికి వస్తువులు కొనడానికి వెళ్లాడు. దుకాణంలో సామాగ్రి తీసుకుని తిరిగి ఒంట రిగా ఇంటికి వస్తున్న క్రమంలో.. అప్పటికే చీకట్లో పొంచి ఉన్న వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఒక్కసారిగా అతనిపై విరుచుకుపడ్డారు. బాషా తప్పించుకునే లోపే నిందితులు తాము తెచ్చుకున్న కర్రలు, రాళ్లతో విచక్షణారహితంగా కొట్టడం ప్రారంభించారు.